APTEL 2009/31957

నీలగిరి వార్త


మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 52 శుక్రవారం 06 నవంబర్ 2026 పేజీలు 8 వెల- 5 రూ



తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి. రేవంత్ రెడ్డి



పెరిగిన చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయ రద్దీ.



- దీపావళి వేళ భాగ్యలక్ష్మి ఆలయానికి పోటెత్తిన భక్తులు
- నవంబరు 6 నుంచి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు
- మదీనా, ముర్గీ చౌక్, షా అలీ బండ మార్గాల్లో ట్రాఫిక్ జామ్ అవకాశం
- ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని పోలీసుల సూచన
- వాహనదారుల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాల ఏర్పాటు
- వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం
- ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి

2లో

అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



- క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం
- అంతర్జాతీయ పోటీల నిర్వహణకు ప్రణాళికాబద్ధమైన చర్యలు
- గచ్చిబౌలిలో తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ -- 2026
- పుల్లెల గోపీచంద్ అకాడమీలో కొనసాగుతున్న బ్యాడ్మింటన్ పోటీలు
- నవంబరు 3 నుంచి 8 వరకు అంతర్జాతీయ టోర్నమెంట్
- పతిభ చాటే క్రీడాకారులకు ప్రభుత్వ అండ
- దేశ, రాష్ట్ర కీర్తి ప్రతిష్ఠలను పెంచేలా ప్రోత్సాహం

2లో

మురను తుఫానుతో ప్రాథమికంగా

రూ.1,918 కోట్ల నష్టం



- 1.43 లక్షల హెక్టార్లలో దెబ్బతిన్న వ్యవసాయ పంటలు
- 1.86 లక్షల మంది రైతులపై తుఫాను ప్రభావం
- 6,749 హెక్టార్లలో దెబ్బతిన్న ఉద్యానవన పంటలు
- తుఫాను నష్టాలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- శుక్రవారం తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం పర్యటన
- నష్టంపై సమగ్ర నివేదిక రూపొందించి కేంద్రానికి పంపాలి
- విద్యుత్, రహదారులు, తాగునీటి సరఫరా పునరుద్ధరణకు ప్రాధాన్యం
- 3,946 విద్యుత్ స్తంభాలు దెబ్బతినగా 1,493 పునరుద్ధరణ
- 760 కిలోమీటర్ల మేర దెబ్బతిన్న రాష్ట్ర, జిల్లా రహదారులు
- టెలికాం సేవలు 97.1 శాతం పునరుద్ధరణ
- 59 మండలాలు, 649 గ్రామ పంచాయతీలపై తుఫాను ప్రభావం
- వరద ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ

అవినీతి అధికారికి కొండంత అండ..

- నేను అమ్మవారి ప్రతిరూపం, నేనే పరమ శివుడు, మూడోవ కన్ను తెరుస్తా...
- మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆర్.టి.ఐ సమాచారం కోరిన స్పందన శూన్యం..
- అసలు విషయం పక్కదారి తహసీల్దార్ బదిలీ కోసం విశ్వ ప్రయత్నం..
- గుట్టుచప్పుడు కాని రహస్య గుడారం..



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహించి డెబ్భై రోజులు గడిచింది. అయినప్పటికీ అర్హుల జాబితా కార్యాలయంలో అధికారికంగా ప్రకటించకపోవడం పై మండల తహసిల్దార్ పై అనేక ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వివరాలు, లక్కీ డ్రాకు ముందు వార్డుల వారిగా మూడు వేర్వేరు ప్రక్రియలలో జరిగిన పరిశీలన వివరాలు, లక్కీ డ్రా జాబితా, పలువురి ఫిర్యాదుతో అధికారులు గుర్తించిన అనర్హుల జాబితా వివరాలను తెలపకుండా కాలయాపన చేయడం జరుగుతుంది. మండల అధికారిగా సేవలు అందిస్తున్న తన వద్దకు ఏదైనా సమస్య కోసం వచ్చే వారి పట్ల వ్యంగ్యంగా, నిర్లక్ష్యంగా మాట్లాడటం, అధికారులు నాయకులతో భిన్నంగా ప్రవర్తిస్తూ మాట్లాడుతున్న తీరుపై బహిరంగంగా ఆరోపణలు ఉన్నాయి. రెండు నెలల క్రితం పట్టణానికి చెందిన ఓ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మరో వ్యక్తి వాహనంలో సాయంత్రం నుండి అర్ధరాత్రి అలాగే తెల్లవారుజామున వరకు తనను వెంబడించారని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు తహసిల్దార్. తనకు ప్రాణహాని ఉందని భయానక పరిస్థితిలో ఉన్నట్లు పోలీసులు విచారణ జరిపించాలని కోరారు. ఈ ఘటనతో ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు తెలుస్తున్న ఇప్పటివరకు పోలీసులు అధికారికంగా ఎలాంటి వివరాలు చెప్పకపోవడం విశేషం. మందమర్రిలో ఓ గుట్టుచప్పుడు కాని రహస్య గుడారంలో అధికారులకు, అన్ని పార్టీల నాయకులకు దగ్గరగా ఉండే వ్యక్తులకు మందు విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారులను, నాయకులను అడ్డుపెట్టుకొని అవినీతి పనులతో సొమ్ముచేసుకుంటున్నాడు ఓ వ్యక్తి అంటూ అలాంటి వ్యక్తి ఓ బృందాన్ని తయారు చేసుకోవడం ఆ బృందం కోసం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో, భూముల విషయంలో తహసిల్దార్ అండగా నిలిచారని ఆరోపణలు ఉన్నాయి. అవినీతి ఆరోపణలు అక్రమాలు గురించి తహసిల్దార్ వివరణ కోరిన సందర్భంలో నేను అమ్మవారి ప్రతిరూపం, నేనే పరమ శివుడు, నేను మూడోవ కన్ను తెరుస్తా అంటూ మాట్లాడటం అధికారి మతి భ్రమించిన తీరుకు అద్దం పడుతుంది. మందమర్రి పట్టణానికి చెందిన ఓ యువకుడు సమాజిక బాధ్యతతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లక్కీ డ్రా అక్రమం అంటూ మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆర్.టి.ఐ సమాచారం కోరిన పలువురికి ఫిర్యాదు చేసిన సమాచారం, సమాధానం లేదని మందమర్రిలో అవినీతి అన్యాయం జరిగిందని అనడానికి యువకుడి మాటలు సాక్ష్యంగా నిలుస్తుంది. అర్హులకు బాధితులకు న్యాయం చేయాల్సిన సమయంలో అసలు విషయం పక్కదారి పట్టించడం కోసం తహసీల్దార్ ను బదిలీ చేసేందుకు ఉన్నత స్థాయి అధికారులు ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో కొనసాగింపు కథనంతో నీలగిరి వార్త..





ఎన్నికల ప్రక్రియ మొత్తం కబ్జా

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చంద్రబాబు
చంద్రబాబు గెలిచి ఓడితే.. మేం ఓడి గెలిచాం

- స్థానిక ఎన్నికల ప్రక్రియను పూర్తిగా కబ్జా చేశారు
- అధికార దుర్వినియోగం, బెదిరింపులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు
- నామినేషన్ల నుంచి ఫలితాల వరకు అడుగడుగునా అక్రమాలు
- ఎన్నికల సంఘం, పోలీసుల తీరుపై మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు
- వేలాది మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను బెదిరించి అరెస్టులు చేశారు
- నామినేషన్ల తిరస్కరణలోనూ అక్రమాలు జరిగాయి
- 84 జెడ్పీటీసీ, 2,109 ఎంపీటీసీ స్థానాల్లో పోటీ లేకుండా చేశారు
- సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలు బేఖాతరు
- పోలింగ్ బూత్‌ల నుంచి బ్యాలెట్ బాక్సుల వరకు రిగ్గింగ్
- ఎన్నికల అక్రమాలపై న్యాయపోరాటం కొనసాగిస్తాం
- చంద్రబాబు గెలిచి ఓడితే.. మేం ఓడి గెలిచాం
- అక్రమాలను గెలుపుగా చెప్పుకోవడం సిగ్గుచేటు: జగన్



తాడేపల్లి,నీలగిరి వార్త

స్థానిక ఎన్నికల నిర్వహణ పైన మాజీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు చేసారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ కబ్జా చేసారని ఆరోపించారు. నామినేషన్ల పర్వం నుంచి ఫలితాల వెల్లడి వరకు ప్రతీ దశ లోనూ అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. ఎన్నికల సంఘం.. పోలీసులు సైతం ప్రభుత్వాని కి మద్దతుగా నిలిచి ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసారని వ్యాఖ్యానించారు. తాము న్యాయ పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. పోలింగ్ పూర్తయిన తరువాత ఓట్ల సంఖ్య ఎలా పెరిగిందని జగన్ ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచే సత్తా లేక చంద్రబాబు అక్రమాలు చేసారని మండిపడ్డారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, బెదిరింపులు, అక్రమాల ద్వారా సీఎం చంద్ర బాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మాజీ ముఖ్యమంత్రి

మిగతా 2లో

ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు



- ట్రంప్ నియంత్రణలో మోదీ పనిచేస్తున్నారంటూ ఆరోపణలు
- చర్చకు వస్తే ఐదు నిమిషాల్లో నిరూపిస్తానని సవాల్
- పార్లమెంటులో తన మైక్ కట్ చేస్తున్నారని మండిపాటు

2లో

అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే 24 గంటల లెక్క

- -గడువు దాటితే వెంటనే విడుదల చేయాలని స్పష్టీకరణ
- -అసలు నిర్బంధ సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలి
- -అరెస్ట్ పై పోలీసులకు సుప్రీంకోర్టు కీలక సూచన!



2లో

ఎన్నికల ప్రక్రియ మొత్తం కబ్జా

జగన్ ఆరోపించారు. శకుని మాయా పాచికల్లా ఎన్నికల ప్రక్రియను రిగ్ చేశారని, అధికార దుర్వినియోగం, రౌడీయిజంతో ఎన్నికల వ్యవస్థను తమ గుప్పిట్లోకి తీసుకున్నారని ఆరోపించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్, 143 హామీలపై ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం లేకే ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేశారని జగన్ ఆరోపించారు.వేలాది మంది వసీపీ కార్యకర్తలను బైండోవర్ పేరుతో పోలీస్ స్టేషన్లకు పిలిపించి బెదిరించారని, అరెస్టులు చేశారని ఆరోపించారు. టీడీపీ కార్యకర్తలతో పోలీసులు కుమ్మక్కై తమ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని అన్నారు. స్క్రూటినీ పేరుతో పత్రాలు మాయం చేయడం, సంతకాలు ఫోర్జరీ చేయడం, నామినేషన్లను తిరస్కరించడం వంటి చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. నామినేషన్ల దశలోనే పోటీ లేకుండా చేశారని జగన్ ఆరోపించారు. పులివెందులలో 40 వార్డులకు గాను 20 వార్డుల్లో మాత్రమే తమ అభ్యర్థులు నామినేషన్లు వేయగలిగారని పేర్కొన్నారు.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ఇదే తరహా దౌర్జన్యం కొనసాగిందని, 84 జెడ్పీటీసీ, 2,109 ఎంపీటీసీ స్థానాల్లో నామినేషన్ల దశలోనే పోటీ లేకుండా చేశారని ఆరోపించారు. అభ్యర్థులను అరెస్టు చేయడం, పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకోవడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నామినేషన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రాల వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ, వాటిని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదని జగన్ ఆరోపించారు.

మున్సిపల్ ఎన్నికల్లో 11,378 పోలింగ్ కేంద్రాలకు గాను 5,737 కేంద్రాల్లో మాత్రమే, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో 31,460 కేంద్రాలకు గాను 16,064 కేంద్రాల్లోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని తెలిపారు. నామినేషన్ల నుంచి ఫలితాల వరకు ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. నామినేషన్లు, స్క్రూటినీ, పోలింగ్ బూత్‌లు, పోలింగ్ శాతం, రాత్రిపూట బ్యాలెట్ బాక్సుల నిర్వహణ వరకు అన్ని దశల్లోనూ రిగ్గింగ్ జరిగిందని విమర్శించారు. పోలింగ్ బూత్‌లలో అక్రమాలు జరుగుతున్నా పోలీసులు అడ్డుకోకుండా సహకరించారని జగన్ ఆరోపించారు.

చంద్రబాబు గెలిచి ఓడితే.. మేం ఓడి గెలిచాం:

స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు సర్కారు చేసిన అక్రమాలు అన్నీ ఇన్నీ కావని, చివరకు రాత్రికి రాత్రే పోలింగ్ శాతాన్ని కూడా పెంచేసి మరీ గెలుపును తమ ఖాతాలో వేసుకున్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. చంద్రబాబు గెలిచి ఓడితే.. తాము ఓడి, గెలిచామన్నారు. ఎన్నికలు సజావుగా సాగితే చంద్రబాబు ఎందుకు గెలుస్తారని ప్రశ్నించారు.

గెలుపుగా చెప్పుకోవడం సిగ్గుచేటు:

విశాఖలో రాత్రికి రాత్రే 1,15,887 ఓట్లు ఎలా పెరిగాయి. సోమవారం ఉదయానికి 1,35,154 ఓట్లు ఎలా పడ్డాయి. రాత్రి 51.46 శాతం అయితే ఉదయానికి 56.03 శాతానికి పెంచారు?. బ్యాలెట్ బాక్సుల స్ట్రాంగ్ రూమ్‌లకు కూడా సీల్ వేయలేదు.చీమకుర్తిలో రాత్రి 11 గంటలకు 78.28 శాతం.. రాత్రి 12 గంటలకు పోలింగ్ శాతం 84.36 శాతం? పెంచారు. జమ్మలమడుగులో ఉదయం 11గం.లకు 60 శాతం పోలింగ్ ఎలా సాధ్యం?, అద్దంకిలో ఉదయం 11 గంటలకి 19 శాతం.. మధ్యాహ్నం ఒంటి గంటకు 56 శాతమా?, ధర్మవరంలో 2 గంటల్లో 8 నుంచి 36. 36 శాతానికి ఎలా పెరిగింది?, పార్వతీపురంలో 2 గంటల్లో 12 శాతం నుంచి 44 శాతానికి పెరిగింది?

పోలింగ్ శాతాన్ని పెంచి.. రిగ్గింగ్ చేశారు. నామినేషన్లు రిగ్గింగ్.. స్క్రూటినీ రిగ్గింగ్ చేశారు. పోలింగ్ బూత్‌ల రిగ్గింగ్.. పోలింగ్ సైక్లింగ్ రిగ్గింగ్. పోలింగ్ పర్సంటేజ్‌లు.. బ్యాలెట్ బాక్సులు సైతం రిగ్గింగ్ చేశారు. ఇవన్నీ దాటుకుని మా వాళ్లు గెలిస్తే.. ఆ ఫలితాలను కూడా రిగ్గింగ్ చేశారు' అని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. జెన్ జీ తరంలోనూ రిగ్గింగ్, సైక్లింగ్ ఎలా చేయాలో ట్యూషన్లు పెట్టి మరీ చంద్రబాబు నేర్పించారని వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు.

ఏపీలో ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్

కాస్త తక్కువగా నమోదైనట్లు సమాచారం. ఈ ఎన్నికల బరిలో నిలిచిన సుమారు 21,012 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది.

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 77 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 9,821 ఎంపీటీసీ స్థానాలకు గాను 2,051 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఈరోజు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగానే సాగినప్పటికీ, పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల పెట్రోల్ బాంబులతో దాడులు జరిగాయి. కొన్ని చోట్ల ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో దాడులకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అయితే, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనల వల్ల పోలింగ్‌కు పెద్దగా అంతరాయం కలగలేదు. పోలింగ్ ముగిసిన వెంటనే అధికారులు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీళ్లు వేసి, కట్టుదిట్టమైన భద్రత నడుమ వాటిని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఏవైనా కేంద్రాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే, నవంబర్ 6న అక్కడ రీ-పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ ఫలితాల ఆధారంగా నవంబర్ 11, 12 తేదీల్లో ఎంపీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌ల ఎన్నికలు జరగనున్నాయి. దీంతో స్థానిక ప్రజాప్రతినిధుల ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు

కేంద్రం ప్రభుత్వం పై, ప్రధాని నరేంద్రమోదీ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీ 'దేశద్రోహి' అని, ఆయనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నియంత్రిస్తున్నారని ఆరోపించారు. తనతో చర్చకువస్తే మోదీ దేశ ద్రోహి అనే ఆ విషయాన్ని ఐదు నిమిషాల్లో నిరూపిస్తానని అన్నారు.

ఈ అంశంపై చర్చకు రావాలని ప్రధానికి సవాల్ విసిరితే పార్లమెంటులో చర్చిద్దామని ఎన్డీయే నేతలు అంటున్నారని చెప్పారు. కానీ లోక్‌సభలో తాను మాట్లాడకుండా మైక్ కట్ చేస్తారని విమర్శించారు. దేశంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు షా మూడేళ్ల గడువు పెట్టారని, అయితే అప్పటికి ఆయన ఆ పదవిలో ఉంటారో లేదో..? అని ఎద్దేవా చేశారు. తన అంచనా ప్రకారం ఏడాదిలోపే ప్రభుత్వం కూలిపోతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. పంజాబ్‌లోని సంగ్రూర్‌లో బుధవారం జరిగిన ఇన్సాఫ్ ర్యాలీలో రాహుల్‌గాంధీ మాట్లాడారు. తాను అమిత్ షాను ఒక్కటే అడగాలనుకుంటున్నానని, అదానీ ఓడరేవులో పట్టుబడిన మాదకద్రవ్యాల సంగతేంటి..? ఆ విషయంలో మీరు తీసుకున్న చర్యలేమిటి..? అని ప్రశ్నించారు. మీరు పైకి శాంతిభద్రతల గురించి మాట్లాడుతున్నారని, కానీ మీరు గ్యాంగ్‌స్టర్లను ప్రోత్సహిస్తున్నారని దేశం మొత్తానికి తెలుసని అమిత్ షాను ఉద్దేశించి అన్నారు.

ఒకవేళ అమిత్ షా శాంతిభద్రతల గురించి మాట్లాడాలనుకుంటే మణిపుర్‌లో ఏం జరుగుతుందో దేశానికి చెప్పాలని రాహుల్‌గాంధీ అన్నారు. పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్‌పైనా రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఆప్ అధికారంలోకి వచ్చిన తర్వాత డ్రగ్స్ సమస్యను పూర్తిగా నిర్మూలిస్తామని భగవంత్ మాన్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ వారు ఎక్కడ నిర్మూలించారని ప్రశ్నించారు. పంజాబ్‌లో ఏ ఒక్క ప్రాంతం నుంచైనా వారు డ్రగ్స్‌ను నిర్మూలించారా..? అని నిలదీశారు.సమస్యను అంతంచేసే సామర్థ్యం వారికి లేదని రాహుల్‌గాంధీ ధ్వజమెత్తారు. గతంలో లోక్‌సభలో భగవంత్ మాన్‌తో కలిసి కూర్చున్న సమయంలో ఆయన జోకులు వేసేవారని, ఆయన వద్ద మద్యం వాసన వచ్చేదని ఆరోపించారు. మాదక ద్రవ్యాలపై పోరాడలనుకుంటే ముఖ్యమంత్రి మద్యం మత్తులో ఉండకూడదని మాన్‌కు రాహుల్ చురకలంటించారు. సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సచిన్ పైలట్ కూడా పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు

-మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి, భీమోదయం: వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ ఓటు వేయడానికి కూడా ముందుకు రాకుండా ఓటమి భయంతో పారిపోయారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు ప్రజాస్వామ్యం, ఎన్నికల పారదర్శకత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంపై జగన్‌కు నిజంగా గౌరవం ఉంటే ప్రజల తీర్పును శిరసావహించాలి. ఎన్నికల్లో ఓటమిని అంగీకరించలేక వ్యవస్థలపై నిందలు వేయడం ఆయన రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు.

2019లో మెజార్టీ స్థానాలు సాధించినప్పుడు ప్రజల తీర్పుగా చెప్పుకున్న జగన్.. 2024, ప్రస్తుత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును ఎందుకు గౌరవించడం లేదని మంత్రి ప్రశ్నించారు. శాసనసభ సమావేశాలకు రాకుండా నాలుగు గోడల మధ్య మాత్రమే మైకు ముందు మాట్లాడే జగన్‌కు అధికారం ఉన్నప్పుడు ప్రజాస్వామ్యం గొప్పగా కనిపించడం, అధికారం కోల్పోయాక అదే వ్యవస్థపై ఆరోపణలు చేయడం ఆయనలోని నైరాశ్యాన్ని స్పష్టం చేస్తోందన్నారు. ఎన్నికల ప్రక్రియపై జగన్ చేస్తున్న ఆరోపణలు రాజకీయ ప్రయోజనాల కోసమేనని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడైనా లోపాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో వాటిని నిరూపించుకోవాలి తప్ప, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. సంక్షేమ పాలన వల్ల కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన తమ ప్రభుత్వ ప్రాధాన్యాలని తెలిపారు. ప్రజలు ఇచ్చిన తీర్పే అంతిమమని, ఆ తీర్పును గౌరవించలేని జగన్ ప్రజాస్వామ్య పాఠాలు చెప్పడం హాస్యాస్పదమని సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు.

మురసు తుఫానుతో ప్రాథమికంగా రూ.1,918 కోట్ల నష్టం

అమరావతి, మురసు తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రూ. 1,918 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. గురువారం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు మురసు తుఫాను నష్టాలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, విద్యుత్, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల వారీగా జరిగిన నష్టాన్ని, చేపట్టిన సహాయక చర్యల వివరాలు సీఎం తెలుసుకున్నారు. వరుసగా రెండు తుపాన్లు రాష్ట్రాన్ని ప్రభావితం చేసిన నేపథ్యంలో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, రహదారుల మరమ్మతులు, తాగునీటి సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. శుక్రవారం స్వయంగా తాను తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని తెలిపారు. మురసు తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక త్వరితగతిన రూపొందించి కేంద్రానికి సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు తాజాగా వెల్లడించిన ప్రాథమిక నష్టం అంచనాల ప్రకారం... తుపాను కారణంగా రాష్ట్రానికి సుమారు రూ.1,918.55 కోట్ల మేర ప్రాథమిక నష్టం వాటిల్లింది. 1,43,122 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతినగా, 1,86,063 మంది రైతులపై ప్రభావం పడింది. ఉద్యానవన పంటలు 6,749 హెక్టార్లలో దెబ్బతినగా, 12,586 మంది రైతులు ప్రభావితమయ్యారు. వర్షాల కారణంగా 983 ఇళ్లు, 346 బోట్లు, 220 వలలు కూడా దెబ్బతిన్నాయి. నీట మునిగిన పంట నష్టాన్ని అంచనా వేసేందుకు 48--72 గంటల సమయం అవసరమని అధికారులు తెలిపారు.

విద్యుత్, రహదారుల పునరుద్ధరణ చర్యలు:

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరుగుతోందని అధికారులు వివరించారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలో 1,103 ప్రభావిత 11 కేవీ ఫీడర్లలో 871 పునరుద్ధరించినట్లు సీఎంకు తెలిపారు. మరో 232 పునరుద్ధరించాల్సి ఉందని స్పష్టం చేశారు. 3,946 దెబ్బతిన్న 11 కేవీ విద్యుత్ స్తంభాల్లో 1,493 పునరుద్ధరించారు. ఏపీఎస్‌పీడీసీఎల్ పరిధిలో 11 కేవీ ఫీడర్లన్నీ పునరుద్ధరించాల్సి ఉందన్నారు. ఏపీ ట్రాన్స్‌కో పరిధిలో ప్రభావితమైన 25 హైటెన్షన్ ఫీడర్లలో 21 పునరుద్ధరించారు. ఆర్ అండ్ బీ పరిధిలో రాష్ట్ర, జిల్లా రహదారులు 760.10 కిలోమీటర్ల వరకు దెబ్బతిన్నాయి. 206 ప్రాంతాల్లో నేలకొరిగిన చెట్లను తొలగించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పరిధిలో 74 గ్రామీణ రహదారులు దెబ్బతినగా, 204.14 కిలోమీటర్ల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు. వీటి పునరుద్ధరణకు రూ.92.08 కోట్ల అవసరమని అంచనా వేశారు.

టెలికాం సేవలు 97 శాతం పునరుద్ధరణ:

గురువారం వరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 31,428 టవర్లలో 30,518 టవర్లు తిరిగి పనిచేస్తున్నాయి. 97.1 శాతం సేవలు పునరుద్ధరించారు.

బాపట్ల, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనే పలుచోట్ల టవర్ల పునరుద్ధరణ జరగాల్సి ఉంది. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 59 మండలాలు, 649 గ్రామ పంచాయతీలు ప్రభావితం అయ్యాయి. 336 చోట్ల గుర్తించిన డ్రైనేజీ అడ్డంకులన్నింటినీ తొలగించారు. పారిశుద్ధ్య పనుల కోసం 5,515 బృందాలు, 1,489 జనరేటర్లను వినియోగిస్తున్నారు.

పెరిగిన చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయ రద్దీ..

హైదరాబాద్, నవంబరు 5

దీపావళి సందర్భంగా నగరంలోని చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. ఈ నేపథ్యంలో పోలీసులు నవంబరు 6 నుంచి 11 వరకు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశారు. మదీనా, మూర్గీ చౌక్, షా అలీ బండ -- చార్మినార్ రూట్లలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశముందని హెచ్చరించారు. ప్రత్యామ్నాయ మార్గాలు వాడాలని సూచించారు. కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోనే భక్తులు వాహనాలను పార్క్ చేయాలని కోరారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలు తు.చ. తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు.దీపావళి సందర్భంగా భాగ్యలక్ష్మి ఆలయానికి మీర్‌చౌక్ నుంచి వచ్చేవారికి ముఫీద్ ఉల్ అనామ్ స్కూల్ గ్రౌండ్, సర్దార్ మహల్ రోడ్ దగ్గర పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశామని ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. షా అలీ బండ నుంచి వచ్చేవారికి చార్మినార్ బస్ టెర్మినల్, యునాని ఆసుపత్రి వద్ద పార్కింగ్ కేటాయించామని వివరించారు.

మదీనా, నాయాపూల్ నుంచి వచ్చేవారు హజ్ కాంప్లెక్స్, కాలీ కమాన్ గర్ల్స్ స్కూల్ (ఆదివారం మాత్రమే) సమీపంలో వాహనాలను పార్క్ చేసుకోవాలని సూచించారు. పురానాపూల్, బేగం బజార్ వైపు వారికి వీజీ బ్రిడ్జ్, సిటీ కాలేజ్, ఓపీ స్టేడియం వద్ద పార్కింగ్ స్థలం కేటాయించామని తెలిపారు. హుస్సేనీ ఆలం వైపు వారికి న్యూ మూర్గీ చౌక్ ఖిల్వత్ రోడ్, ఝులుఖానా లాడ్ బజార్, ఖిల్వత్ గ్రౌండ్ దగ్గరలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశామని చెప్పారు.

అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

హైదరాబాద్, నవంబరు 5

తెలంగాణను అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) గచ్చిబౌలిలో తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ -- 2026 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో అంతర్జాతీయ పోటీలు కొనసాగుతున్నాయి. నవంబరు 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.ఈ పోటీల్లో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొని, ప్రసంగించారు. క్రీడారంగ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా తాము చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటే క్రీడాకారులకు తమ ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. దేశ, రాష్ట్ర కీర్తి ప్రతిష్ఠలను పెంచే క్రీడాకారులకు అన్నివిధాలా ప్రోత్సాహం కల్పిస్తామని స్పష్టం చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే 24 గంటల లెక్క



న్యూ ఢిల్లీ, : అరెస్టు చేసిన వ్యక్తిని 24 గంటల్లోగా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలన్న రాజ్యాంగ నిబంధనపై సుప్రీంకోర్టు కీలక వివరణ ఇచ్చింది. పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసిన సమయం నుంచి కాకుండా.. వాస్తవంగా నిర్బంధించిన క్షణం నుంచే లెక్కించాలని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించి అదుపులోకి తీసుకున్న సమయమే ఈ గడువుకు ప్రాతిపదిక అని తేల్చిచెప్పింది. త్రిపురలో ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన కేసులో బెయిల్ నిరాకరిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ నలుగురు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ కీలక తీర్పు వెలువరించింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు స్పష్టత ఇచ్చింది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(2) ప్రకారం అరెస్టయిన వ్యక్తిని ప్రయాణానికి అవసరమైన సమయాన్ని మినహాయించి 24 గంటల్లోగా సమీప మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలి. మేజిస్ట్రేట్ అనుమతి లేకుండా అంతకుమించి నిర్బంధంలో ఉంచడానికి వీల్లేదు.

సోదాలు, స్వాధీనం ప్రక్రియ పూర్తయ్యాక పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసినప్పటి నుంచే 24 గంటల గడువు ప్రారంభమవుతుందని భావించడం చట్టవిరుద్ధమే కాకుండా రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం వ్యాఖ్యానించింది.వాస్తవంగా నిర్బంధించిన సమయం నుంచి 24 గంటలు దాటినా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచకపోతే సంబంధిత వ్యక్తిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ గడువును లెక్కించేటప్పుడు అరెస్టు చేసిన ప్రాంతం నుంచి మేజిస్ట్రేట్ కోర్టుకు చేరుకోవడానికి పట్టే ప్రయాణ సమయాన్ని మాత్రమే మినహాయించాలని స్పష్టం చేసింది.

అంతేకాదు, 24 గంటల్లోగా కోర్టు ఎదుట హాజరుపరిచినంత మాత్రాన నిర్బంధం చట్టబద్ధమైనట్లు కాదని ధర్మాసనం తెలిపింది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 58 ప్రకారం కేసు పరిస్థితులకు అనుగుణంగా నిర్బంధ సమయం సహేతుకంగా ఉండేలా దర్యాప్తు సంస్థలు చూసుకోవాలని పేర్కొంది. నిందితుడిని తమ ఎదుట హాజరుపరిచినప్పుడు అతడి స్వేచ్ఛకు భంగం కలిగించిన అసలు తేదీ, సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాజ్యాంగం నిర్దేశించిన 24 గంటల గడువు పాటించారా? లేదా? అన్నది స్వతంత్రంగా పరిశీలించాలని సూచించింది. నిర్బంధం సహేతుకమైన సమయాన్ని మించిందని భావిస్తే తదుపరి రిమాండ్‌కు అనుమతి నిరాకరించే అధికారం మేజిస్ట్రేట్‌కు ఉంటుందని స్పష్టం చేసింది.

ఆర్క తల గ్రామంలో 40 లక్షల నిధులతో సిసి రోడ్లను ప్రారంభించిన

గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండల పరిధిలోని ఆర్క తల గ్రామంలో చేవెళ్ల ఎమ్మెల్యే శాసనసభ్యులు కాలే యాదయ్య కృషితో. గ్రామంలో 40 లక్షల నిధులతో సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందని గ్రామ సర్పంచ్ తెలిపారు గ్రామంలో మల్లన్న గుడి నుండి చెరువు కట్ట వరకు అదేవిధంగా హనుమాన్ దేవాలయం నుండి పోచమ్మ దేవాలయం వరకు అక్కడ నుండి స్కూల్ వరకు సిసి రోడ్లను వేయడం జరుగుతుందని తెలిపారు గ్రామంలో అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు అదేవిధంగా గ్రామంలో త్రాగునీటి సమస్యలు లేకుండా పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని గ్రామంలో ఎక్కడ కూడా తగునీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు ఇదివరకే గ్రామంలో మూడు బోర్లు వేయించడం జరిగిందని అదేవిధంగా కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా శిశువుల పనులు కూడా పూర్తి చేసి గ్రామాన్ని శిష్యశ్యామలంగా ఉంచేందుకు కృషి చేస్తామన్నారు గ్రామంలో ప్రజల సంక్షేమ దేయమని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అభివృద్ధికి ముందుకు వెళ్తామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విషాద సమయంలో అండగా అన్నపూర్ణ సేవారథం

టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

అంత్యక్రియలకు వచ్చే బంధుమిత్రులకు ఉచిత భోజన సదుపాయం.. జీసీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కుటుంబంలో ఆప్తులను కోల్పోయి విషాదంలో ఉన్న సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజన సేవను ప్రారంభించారు. ఆప్తుల అంత్యక్రియల సమయంలో ఇంటికి వచ్చే బంధుమిత్రులకు భోజన ఏర్పాట్లు చేయడం కుటుంబ సభ్యులకు అదనపు భారంగా మారకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ సేవను అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఈ సేవ అవసరమైన కుటుంబాలు జి సి ఆర్ ట్రస్ట్‌కు సమాచారం అందిస్తే, అన్నపూర్ణ సేవారథం ద్వారా ఉచితంగా భోజనాన్ని వారి ఇంటి వద్దకే తీసుకువచ్చి అందించనున్నారు. కష్ట సమయంలో కుటుంబాలకు అండగా నిలవడం, వారి ఇబ్బందులను కొంతవరకు తగ్గించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జి సి ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.


ఈ సేవను అవసరమైన ప్రతి కుటుంబం వినియోగించుకోవచ్చని, సమాచారం కోసం 9536000333 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ సేవా కార్యక్రమం గురించి ఇతరులకు కూడా తెలియజేసి అవసరమైన వారికి సమాచారం చేరవేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్,తాటి ప్రసాద్,డిసిసి ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు మెహర్ బాబాగౌడ్ , కామారెడ్డి మాజీ కౌన్సిలర్లు, జమీల్, చింతల రవీందర్ గౌడ్, చాట్ల వంశీ, రంగా రమేష్ గౌడ్ మాధవి,శ్రీధర్ రావు,బండారి శ్రీకాంత్, అరవింద్, ఆబిద్, కామారెడ్డి మండల సేవాదళ్ అధ్యక్షులు, హరీష్, వేణు, ప్రణీత్, ప్రవీణ్, యూత్ నాయకులు, రాహుల్, శశి, పండు శ్రీకాంత్ ఉన్నారు.

ఇందిరమ్మ ఇంటితో పేదవారి కళ్లలో ఆనందం.

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

-- ఎమ్మెల్యే కాలే యాదయ్య.



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లాప్రతి నిది నవాబ్ పేట్ మండలం

ఇందిరమ్మ ఇళ్లతో పేదవారి సొంతింటి కల నెరవేరి వారి కళ్లలో ఆనందం నిండుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. నవాబుపేట్ మండలంలోని ఎల్లకొండ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఈర్గి శ్రావణి, శ్రీకాంత్ నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు సొంతింటి భాగ్యం కల్పిస్తున్నామని తెలిపారు. పేదవారి ముఖాల్లో చిరునవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

నూతన గృహప్రవేశం చేసుకున్న ఈర్గి శ్రావణి, శ్రీకాంత్ దంపతులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుగారి వెంకట్‌రెడ్డి, అత్తాపూర్ గ్రామ సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ ఖదీర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కందాడ నాగిరెడ్డి, మాణిక్యం, శేఖర్,కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు

జాటోత్ హుస్సేన్ నాయక్‌ను కలిసిన GWMC కమిషనర్ వెంకన్న



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (చీజూ) సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను గురువారం హన్మకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు.

ఆదిభట్ల శ్రీ చైతన్య పాఠశాలలో వైభవంగా జరిగిన స్పోర్ట్స్ మీట్



హైదరాబాద్ నీలగిరి వార్త (నవంబర్ 5) ;

స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలు ఈరోజు అత్యంత వైభవంగా మరియు ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగాయి విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఏర్పాటుచేసిన ఈ క్రీడల ప్రాంగణం విద్యార్థుల కోలాహలంతో సందడిగా సాగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దిల్సుక్‌నగర్ జోన్ విద్యా సంస్థల ఏ జి ఎం మన్నె వెంకట్ రెడ్డి గారు విచ్చేసి క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ జీ ఎం వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక శారీరక ఎదుగుదలకు చదువుతోపాటు క్రీడలు ఎంతగానో అవసరమని పేర్కొన్నారు గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎల్లప్పుడూ విద్యతోపాటు క్రీడలకు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యతను ఇస్తాయని తెలియజేశారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా విద్యార్థులకు రన్నింగ్ రేస్, లాంగ్ జంప్ ,కబడ్డీ, వాలీబాల్, త్రో బాల్, ఇండోర్ మరియు ఔట్డోర్ పోటీలను నిర్వహించి పోటీలు ముగిసిన అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మరియు బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్స్ పుల్లారావు ,రవి కుమార్, పాఠశాల ప్రిన్సిపల్స్ సతీష్, హుస్సేన్ వైస్ ప్రిన్సిపల్స్ వాహిని ,చంద్రశేఖర్, డీన్స్ మహిపాల్, సాయికుమార్ ఇన్చార్జులు, పీ ఈ టీ లు మల్లేష్, శ్రీకాంత్, అనిత , మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి. రేవంత్ రెడ్డి


మర్యాద పూర్వక గా కలిసి న.. చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి.ఎనుముల రేవంత్ రెడ్డి చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య మ ర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చేవెళ్ల నియోజ కవర్గ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు.ఈ వినతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సానుకూలంగా స్పందిస్తూ, చేవెళ్ల నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క కు ఆదేశిం చారు.నియోజకవర్గ అభివృద్ధికి సహకరించి, నిధుల మంజూరుపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఎమ్మెల్యే కాలే యాదయ్య కృతజ్ఞతలు తెలిపారు.

చిన్న రక్త పరీక్ష తో హెపటైటిస్ ను గుర్తించ వచ్చు

ప్రొఫెసర్ లిల్లీ మేరి



హైదరాబాద్ నవంబర్ 5; వైరల్ హెపటైటిస్ అనేది ప్రపంచవ్యాప్తంగా కూడా మరణాలకు ప్రధాన కారణంగా ఉంటుంది. హెచ్ఐవి, టిబి లేదా మలేరియా మరణాల కంటే కూడా ఎక్కువగా 1.5 మిలియన్ మరణాలు సంభవిస్తున్నాయి వీటిలో 90 శాతం మరణాల కారణం హెపటైటిస్ బి వైరస్ (హెచ్ బి వి), హెపటైటిస్ వైరస్ (హెచ్ సి వి)లకు ముందుగా వచ్చే కాలేయ ఇన్ఫెక్షన్లు. కాలేయం ఎంతో కీలక అవయవం అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు.

పోషకాలను ప్రాసెస్ చేస్తుంది రక్తాన్ని వడపోస్తుంది ఇన్ఫెక్షన్ తో పోరాడుతుంది. కాలేయం గనుక దెబ్బతింటే దాని పనితీరుపై ఆ ప్రభావం పడుతుంది. బాగా ఆల్కహాల్ తాగటం, విషతుల్యాలు, కొన్ని రకాల మందులు నిర్దిష్ట వైద్య పరిస్థితులు లాంటివి హెపటైటిస్ కు దారి తీసే అవకాశం ఉంది. అయినా కూడా చాలా సందర్భాల్లో హెపటైటిస్ కు కారణంగా వైరస్ నిలుస్తుంది అని ప్రొఫెసర్ లిల్లీ మేరి అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా కూడా హెచ్ఐవి, మలేరియాలతో సహా సాంక్రమిక వ్యాధుల కారణంగా చోటు చేసుకునే మరణాలలో తగ్గుదల చోటు చేసుకున్నప్పటికీ వైరల్, హెపటైటిస్ సంబంధిత మరణాలు మాత్రం 20% పెరిగాయి. వైరల్, హెపటైటిస్ కారణంగా చోటు చేసుకుంటున్న ప్రజా ఆరోగ్య భారం నివారణ బాధ్యతల్లో ఉన్న అంతరాలను దృష్టిలో ఉంచుకొని 2016లో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబుల్ హెచ్ ఓ) మొదట గ్లోబల్ హెల్త్ సెక్టార్ స్ట్రాటజీ ఆన్ వైరల్ హెపటైటిస్ 2016-2021ను ఆమోదించింది. పజారోగ్య ముప్పు కారకాలు హెచ్ బి వి, హెచ్ సి వి ఇన్ఫెక్షన్లు 2030 నాటికి రూపుమాపేందుకు ఈ వ్యూహం మొదటిసారిగా అంతర్జాతీయ లక్ష్యాలను నిర్దేశించుకుంది. ఈ లక్ష్యాలను చేరుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా ఈ కార్యక్రమ పర్యవేక్షణకు సూచికలను కూడా ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లిల్లీ మేరి మాట్లాడుతూ క్రానిక్ వైరల్ హెపటైటిస్ ను రూపుమాపటం లో ఉన్న ప్రధాన సమస్య ఏమిటంటే ఇన్ఫెక్షన్ కు గురైన వ్యక్తికి తమ క్రానిక్ క్యారియర్ స్టేటస్ గురించి దశాబ్దాల తరబడి ఇతరులకు ఇన్ఫెక్షన్ కు గురి చేసేందుకు గల అవకాశం గురించి తెలియదు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ లివర్ ఫెయిల్యూర్, క్రానిక్ లివర్ వ్యాధులు, క్యాన్సర్ ల చికిత్స వ్యయాలతో సతమతమవుతూ ఉంటుంది. స్క్రీనింగ్, ప్రివెన్షన్ నూతన ఇన్ఫెక్షన్ల రేటును తగ్గిస్తాయి. కానీ ఇప్పటికే ఇన్ఫెక్షన్ కు గురైన వారి సంఖ్య మాత్రం ఒక తరం దాకా అధికంగానే ఉంటుంది. హెపటైటిస్ బి వైరస్ తల్లుల నుంచి నవజాత శిశువులకు సంక్రమించకుండా నిరోధించడం అనేది హెపటైటిస్ బి నియంత్రణ సంబంధిత అవగాహన కార్యక్రమాలలో ప్రధానమైనదిగా ఉంటుంది. తల్లి నుంచి శిశువుకు పెరినాటల్ ట్రాన్స్మిషన్ అనేది అత్యధిక క్రానిక్ కెరియర్ రేటుకు కారణం అవుతుంది. 85% శాతము పుట్టినప్పుడే హెచ్ బీవీ వ్యాక్సిన్ ను హెపటైటిస్ బి ఇమ్యునో గ్లోబులిన్ (హెచ్ బి ఐ జి)తోపాటే ఇవ్వడం ద్వారా ఈ ముప్పును 90 శాతం దాకా తగ్గించవచ్చు.

హెచ్సివి, హెచ్ బీవీ థెరపీ అనేది ఇన్ఫెక్షన్ గురైన వ్యక్తులను గుర్తించేందుకు స్క్రీనింగ్ చేయడంతో మొదలవుతుంది. ఆ తర్వాత స్కిల్ ప్రొవైడర్ కు రిఫర్ చేయడం జరుగుతుంది. ఈ రెండు నివారణ చర్యలు కూడా హెచ్ బి వి కేర్ కాస్కేడ్, హెచ్ సి వి క్యూర్ కాస్కేడ్ గా వ్యవహరించబడతాయి. హెచ్బీవీ (77%) లేదా హెచ్సివి (73%) వ్యాధి ఉందని నిర్ధారించబడిన వారిలో నలుగురిలో ముగ్గురు పురుషులే. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలలో హెచ్బీవీ లేదా హెచ్ సి వి ఇన్ఫెక్షన్ రేటు అధికంగా ఉంటుంది. మురికివాడలలో హెచ్సివి ఉనికి ఐదు శాతం గా ఉంది అని ఆచార్యులు లిల్లీ మేరి అన్నారు. అవగాహన స్క్రీనింగ్ అనేది ఈ ఇన్ఫెక్షన్ ను రూపుమాపటం లో తొలి చర్య అందుకు చేయాల్సిందల్లా ఒక చిన్న రక్త పరీక్ష మాత్రమే అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి పేర్కొన్నారు.

కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో ప్రజా పద్దుల కమిటీల చైర్మన్ ల సమావేశం లో పాల్గొన్న పి ఎ సి చైర్మన్ గాంధీ..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..
కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం లో తేదీ కమిటీ 3.11.26 నుండి 4.11 26 వరకు జరిగిన భారత పార్లమెంట్, రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల శాసన సభల ప్రజా పద్దుల కమిటీల చైర్మన్ల సమావేశంలో కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వి.డి.సతీష్ , ఎమ్మెల్సీ భానుప్రసాద్, ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ , శాసన మండలి పరిషత్ కార్యదర్శి డాక్టర్.వి.నర్సింహా చార్యులు , శాసన సభ కార్యదర్శి రెండ్ల తిరుపతి , అడిషనల్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి , జాయింట్ సెక్రటరీ సుధాకర్ లతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర పి ఎ సి చైర్మన్ ఆరెక పూడిగాంధీ

విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనానికి ఐదు కోట్ల కేటాయించడం కుందారపు గణేష్ చారి పట్ల హర్షం



హైద్రాబాద్ బ్యూరో నీలగిరి వార్త నవంబర్ 5: విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనానికి ఐదు కోట్ల కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, వి హనుమంతరావు, గారికి ప్రిన్సిపల్ సెక్రెటరీ లకు బీసీ కుల సంఘాల జేఏసీ చెర్మెన్ విశ్వబ్రాహ్మణ కమిటీ వైస్ చెర్మెన్ కుందారపు గణేష్ చారి కృతజ్ఞ తలు తెలిపారు ఈ సందర్భంగా కుందారం గణేష్ చారి మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో మాత్రం విశ్వబ్రాహ్మణుల కోసం ఐదు ఎకరాల స్థలం ఐదు కోట్ల రూపాయలతో ఇప్పటివరకు దాదాపు రెండు కోట్లతో భవనం నిర్మించుకున్నాము ఈ ఐదు కోట్ల రూపాయల భవనం మరి పిల్లల హాస్టల్ ఫెసిలిటీస్ కమ్యూనిటీ హాల్ ముఖ్యమైన బిల్డింగ్ కడతామని పేర్కొన్నారు.గురువారం ఉదయం 10 గంటలకు గౌరవ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారి నివాస ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణులకు రిలీజ్ ఆర్డర్ను కమిటీ చైర్మన్ లాల్కోట వెంకటాచారి ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందర,వైస్ చైర్మన్ లు కుందారం గణేష్ చారి వేములవాడ మదన్ వడ్ల అనుమానాలు కమిటీ సభ్యులు ఎర్రోజు వేణు బలవంత చారి పులివెందుల యాదగిరి పులి శ్రీనివాస్ చారి సంఘ బీసీ నాయకులు వలబోజూనరసింహాచారి అనంత బ్రహ్మచారి తదితరులు అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 10 మందికి జైలు శిక్ష



హైద్రాబాద్ నవంబర్ 5:మద్యం సేవించి వాహనం నడిపిన వారికి నాంపల్లి, కోర్ట్ 10 మందికి జైలు శిక్ష విధించింది.నాంపల్లి లోని లిఎ××× జీవీఖీజ (ణణ) కోర్టు లో 75 మందిని హాజరుపరుచిగా 10 మందికి శిక్ష విధించి ఒక్కొక్కరికి 5 రోజుల చొప్పున జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేసినట్లు చిలకల గూడ ట్రాఫిక్ పీఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,బి. జగన్ రెడ్డి తెలిపారు.

వాల్మీకి భవన నిర్మాణానికి కోటిన్నర కేటాయించడం హర్షనీయం..

బోయ కార్పొరేషన్ వైస్ చైర్మన్ నగేష్...



హైద్రాబాద్ నవంబర్ 5;వాల్మీకి భవన నిర్మాణా నికి కోటిన్నర కేటాయించడం హర్షనీయం మని బోయ కార్పొరేషన్ వైస్ చైర్మన్ నగేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిఏం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్, మంత్రి పొన్నం కీ కృతజ్ఞత లు తెలిపారుఈ భూమి కేటాయింపు, భవన నిర్మాణానికి డబ్బులు కేటాయించడం గత వాల్మీకి పెద్ద కృషి దీనికి మేము ఎంతో గర్విస్తున్నాము. కోటి కాదు కోటిన్నర తీసుకొని వస్తానని చెప్పిన... అలాగే కొట్టిన్నర జీవో వచ్చింది. సిఏం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ కీ మరొక్కసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎల్ నీ నో ప్రభావాలపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పత్రికా ప్రకటన..

ఎల్‌నినో ప్రభావాల నివారణ, జల సంరక్షణపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో సి ఎం సి పాల్గొనడం

భూగర్భ జలాల పరిరక్షణ, ఎస్ టి పి శుద్ధి చేసిన నీటి పునర్వినియోగంపై ప్రత్యేక దృష్టి..





శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..ఎల్‌నినో ప్రభావాల నివారణ, జల సంరక్షణ అంశాలపై క్రెడయి హైదరాబాద్, నరేడు కో తెలంగాణ సంస్థలు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు సహకారంతో నిర్వహించిన వర్క్‌షాప్‌లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సి ఎం సి) ప్రతినిధులు పాల్గొన్నారు.
ఈ వర్క్‌షాప్‌లో భూగర్భ జలాల సంరక్షణతో పాటు, ఎత్తైన భవనాలు (హై రైజ్ బిల్డింగ్స్) మరియు నిర్మాణ ప్రాజెక్టుల్లో తాగునీటికి అవసరం లేని ఇతర అవసరాల కోసం మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్ టి పి) ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించడంపై ప్రధానం గా చర్చించారు.ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల వల్ల జల వనరులపై కలిగే సంభావ్య ప్రభావాలను అర్థం చేసుకోవడం, భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు నివారణ చర్యలను గుర్తించడం, సమర్థవంతమైన నీటి నిర్వహణ మరియు సంరక్షణ పద్ధతులను అమలు చేయడంపై చర్చలు జరిగాయి.ముఖ్యంగా ఎత్తైన నివాస, వాణిజ్య భవనాలు మరియు నిర్మాణ కార్యకలాపాల్లో తాగునీటికి అవసరం లేని భారీ స్థాయి అవసరాల కోసం శుద్ధి చేసిన మురుగు నీటిని వినియోగించడాన్ని ప్రోత్సహించాలని వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రతినిధులుఅభిప్రా యపడ్డారు. దీనివల్ల మంచినీరు మరియు భూగ ర్భ జలాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.
సుస్థిరమైన నీటి వినియోగ పద్ధతులను ప్రోత్సహించడం, జల భద్రతను బలోపేతం చేయడం, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మున్సిపల్ అధికారులు, జల సరఫరా సంస్థలు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు మరియు ఇతర భాగస్వామ్య సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ వర్క్‌షాప్ స్పష్టం చేసింది.బాధ్యతా యుతమైన నీటి వినియోగం, భూగర్భ జలాల పరిరక్షణ మరియు శుద్ధి చేసిన మురుగునీటి గరిష్ట పునర్వినియోగం ద్వారా సుస్థిర పట్టణ అభివృద్ధి, దీర్ఘకాలిక జల భద్రత సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సి ఎం సి పునరుద్ఘాటించింది.

43వ రోజుకు చేరుకున్న బీసీ రాజ్యాధికార మహా పాదయాత్ర..

తీన్మార్ మల్లన్న పాదయాత్రకు అడుగడుగునా ప్రజల మద్దతు..

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను మల్లన్న దృష్టికి తీసుకెళ్లిన డ్రైవర్ సత్తయ్య

మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధుల సంఘీభావం..



హైదరాబాద్ నీలగిరి వార్త.. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార మహా పాదయాత్ర గురువారం 43వ రోజుకు చేరుకుంది. మునుగోడు నుంచి సంస్థాన్ నారాయణపురం వైపు కొనసాగుతున్న పాదయాత్రకు మార్గమధ్యంలోని పలు గ్రామాల్లో ప్రజలు, స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలుకుతూ సంఘీభావం ప్రకటించారు.
ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వివరించిన డ్రైవర్ సత్తయ్యపాదయాత్రలో భాగంగా లింగారెడ్డి నగర్ వద్ద నల్లగొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ సత్తయ్య తీన్మార్ మల్లన్నను కలిసి ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పాదయాత్రకు తన మద్దతు ప్రకటించారు.
మల్లన్నకు శాలువాతో సత్కారం
కొంపెల్లి గ్రామం వద్ద ఇప్పర్తి గ్రామ ఉపసర్పంచ్ సైదులు తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బీసీ రాజ్యాధికార యాత్రకు సంఘీభావం తెలిపారు. అదేవిధంగా మునుగోడు నుంచి సంస్థాన్ నారాయణపురం వెళ్లే మార్గంలో చీకటిమామిడి మాజీ ఉపసర్పంచ్ సైదులు యాదవ్, సర్పంచ్ కరాటే లింగయ్య మల్లన్నను కలిసి పాదయాత్రకు తమ మద్దతు ప్రకటించారు.
చల్మెడ గ్రామస్తుల సంఘీభావం
పాదయాత్ర మార్గమధ్యంలోని చల్మెడ గ్రామానికి చెందిన ప్రజలు తీన్మార్ మల్లన్నను కలిసి యాత్రకు సంఘీభావం తెలిపారు. బీసీలకు రాజకీయ, సామాజిక రంగాల్లో సముచిత వాటా కల్పించాలనే లక్ష్యంతో కొనసాగుతున్న బీసీ రాజ్యాధికార పాదయాత్రకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వెల్లడించారు.

పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు మంజూరు

జీవో నంబర్ 24 జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ పద్మశాలి కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ హర్షం



హైద్రాబాద్ నవంబర్5:పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తూజీవో నంబర్ 24 జారీ చేసింది.ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ తెలంగాణ పద్మశాలి కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ మాత్యులు పొన్నం ప్రభాకర్ లకు చైర్మన్ గూడూరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపార తెలంగాణ రాష్ట్రంలోని పద్మశాలి సామాజిక వర్గానికి ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కల నర్సవీరిందన్నారు. పద్మశాలి సమాజం కోసం హైదరాబాద్ పరిసర ప్రాంతంలోని రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, కోకాపేట గ్రామ పరిధిలో పద్మశాలి ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులను మంజూరు చేస్తూ జీవో నంబర్ 24, జారీ చేయడం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ, సహకారం మరియు ప్రభుత్వ సానుకూల నిర్ణయం ఫలితంగా ఈ కీలకమైన ఉత్తర్వులు వెలువడినట్లు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 కోట్లతో పద్మశాలి ఆత్మగౌరవ భవనాన్ని అన్ని మౌలిక సదుపాయా లతో నిర్మించనున్నారు. ఈ భవనంలో విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర అవసరమైన సౌకర్యాలను కల్పించి, పూర్తిస్థాయిలో వినియోగా నికి సిద్ధంగా అందించాలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ భవనం పద్మశాలి సామాజిక వర్గానికి ఒక ఆత్మగౌరవ ప్రతీకగా నిలవడంతో పాటు, సమాజ అభివృద్ధి, విద్యార్థు లు, యువత, మహిళలు, చేనేత కార్మికులు, ఉద్యోగులు, వృత్తి నిపుణులు మరియు సామాజిక సంస్థల కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పద్మశాలి సమాజ అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమైన ముందడుగు అని గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు.
సంక్షేమం మరియు అభివృద్ధి వి. హనుమంతరావు, మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఐఏఎస్ సంబంధిత అధికారులకు మరియు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి కుల బంధావులకు, నాయకులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.
పద్మశాలి సమాజ అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవం కోసం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ నిరంతరం కృషి చేస్తుందని చైర్మన్ గూడూరి శ్రీనివాస్ తెలిపారు.

కామారెడ్డి మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ కలకలం

జూనియర్లపై ర్యాగింగ్ కు పాల్పడ్డ 14 మంది సీనియర్లు సస్పెన్షన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: పాఠశాలల్లో, కళాశాలలో, యూనివర్సిటీలో, మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ కు పాల్పడితే ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించినప్పటికీ కొన్నిచోట్ల జూనియర్లపై సీనియర్లు ర్యాంగికు పాల్పడుతున్నారు. వైద్యవృత్తి అంటే ఎంతో పవిత్రమైంది. ఈ వృత్తిలో రాణించి పలువురికి వైద్య సేవలు అందించి వారి ప్రాణాలకు రక్షణగా ఉండాల్సిన వైద్య విద్యార్థుల ర్యాగింగ్ కు పాల్పడడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో జూనియర్లపై 14 మంది సీనియర్లు ర్యాగింగ్ కు పాల్పడ్డ ఘటన కలకలం రేపింది. జూనియర్ పై ర్యాగింగ్ పాల్పడ్డ 14 మంది సీనియర్లను సస్పెన్షన్ కు గురయ్యారు. నలుగురు సీనియర్లను ఆరు నెలలపాటు సస్పెండ్ చేసిన అధికారులు. పదిమంది సీనియర్లను నాలుగు నెలలపాటు సస్పెండ్ చేసిన అధికారులు. ఎన్ ఎం సి ర్యాగింగ్ సెల్ కు ఆన్లైన్ ద్వారా బాధిత విద్యార్థుల ఫిర్యాదు. వీడియో ఆధారాల తో ర్యాగింగ్ జరిగినట్లు నిర్ధారణ చేసిన అధికారులు.

వివిధ శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ సమీక్ష



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:వివిధ శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ సమీక్ష ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు.కామారెడ్డి జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమీక్ష సమావేశంలో విద్యాశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, గృహ నిర్మాణ శాఖ, భూసేకరణ విభాగం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు.
ముఖ్యంగా వికసిత్ భారత్ -- గ్రామీణ ఉపాధి, చేయూత పింఛన్లు, గృహ నిర్మాణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సరఫరా, భూసేకరణ తదితర అంశాలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.
ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి డిఇఓ మల్లికార్జున్ డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా లింగాపూర్ రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కామారెడ్డి పట్టణంలోని ఆర్. అండ్.బి గెస్ట్ హౌస్లో తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా లింగాపూర్ రాజు, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బోరంచ నరేష్, జయంతి సెక్రటరీ డి రాజు, ఆర్గనైజర్ సెక్రటరీ రవి శ్రావణ్, విజయ్ అసోసియేషన్ అధ్యక్షులుగా అడ్డి రవి, ఆర్,బాబు. పీ శంకర్, కోశాధికారి కెంగేరాల సత్యం, ఉపాధ్యక్షులు సిద్ధం కిషన్, కిషన్ ప్రసాద్, దాసరి సాయిలు, ధారబోయిన పర్వయ్య, సలహాదారులు ప్రభాకర్ సాయికుమార్ శంకర్ కార్యవర్గ సభ్యులు పి రాజు, ఎం, హరి, మారుతి, రవి, కే రాజశేఖర్ జె రాజేందర్, ఏ రవి ఎన్నుకున్నారు.

రైతు మేళాకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
కొడంగల్ నియోజకవర్గం దుద్యాల్ మండలం హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ లో గురువారం జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ నవంబర్ 7 నుండి 9 వరకు నిర్వహించే రైతు మేళా ఏర్పాట్లను అధికారులతో కలిసి పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....
రైతు మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొనే కార్యక్రమంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రైతు మేళా నిర్వహించే ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేవిధంగా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. వీవీఐపీ, వీఐపీ, అధికారులు, మీడియా, జనరల్ పార్కింగ్ ఏర్పాటుతో పాటు బోజన వసతులకు సంబంధించి వేరువేరుగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.రైతు మేళాకు అధికారికంగా ఇచ్చిన గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే అనుమతించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతు మేళాకు వచ్చే వారికి సభా స్థలికి సులభంగా చేరుకునే విధంగా రహదారుల వెంబడి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రైతు మేళా ప్రాంగణంలో త్రాగు నీరు కొరత లేకుండా సమృద్ధిగా ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.
రైతు మేళా ప్రాంగణంలో టాయిలెట్లు ఏర్పాటుతో పాటు నవంబర్ 9న జరిగే బహిరంగ సభకు వచ్చే ప్రజలకు అనుగుణంగా పార్కింగ్ ప్రాంతాల్లో టాయిలెట్లు, మంచినీటి సదుపాయాన్ని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. రైతు మేళా సందర్భంగా వ్యవసాయ అనుబంధ శాఖలైన వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమలు, పశు సంవర్ధక , మత్స్య శాఖ ల ద్వారా ఏర్పాటు చేసే స్టాళ్ల ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ సాగు, రైతులకు అధిక దిగుబడి వచ్చే పంటలపై అవగాహనతో పాటు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.
కలెక్టర్ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, జడ్పీ సీఈఓ సుధీర్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

కొవ్వూరు మండలంలో ముసురు తుఫాను బీభత్సం.. నీటమునిగిన పంటలు, అస్తవ్యస్తంగా జనజీవనం





కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి
ఆర్నబ్ తుఫాను నష్టాలనుంచి రైతన్నలు ఇంకా తేరుకోకముందే, ముసురు తుఫాను రూపంలో మరోసారి ప్రకృతి విలయం సంభవించింది. కొవ్వూరు మండలంలో ఈ తుఫాను తీవ్ర ప్రభావం చూపింది. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలో జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వచ్చింది.
మండలంలోని ధర్మవరం, కాపవరం, ఐ.పంగిడి తదితర ప్రాంతాల్లో భారీగా వర్షపు నీరు చేరడంతో వరి, బొప్పాయి, అరటి, దొండ తదితర ముఖ్యమైన పంటలు ముంపుబారిన పడ్డాయి. చేతికి వచ్చిన పంట నీటమునిగిపోవడంతో రైతన్నలు కన్నీరుమున్నీరవుతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు స్థానిక కాలువలు ఉప్పొంగి ప్రవహిస్తుండగా, కాపవరం వద్ద రాళ్ళమడుగు ఉధృతరూపం దాల్చింది. వరద ఉధృతి పెరగడంతో కాపవరం జంక్షన్ ప్రధాన రోడ్డుపై తాళ్లపూడి వైపు వెళ్లే మార్గంలో భారీగా వరదనీరు చేరింది. దీనివల్ల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడి వాహనదారులు నిలిచిపోయారు. సుమారు 3 అడుగుల మేర నీరు ప్రవహించడంతో స్థానికులు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది.
ముఖ్యంగా కాపవరం వైయస్సార్ కాలనీ పూర్తిగా జలమయం కావడంతో అక్కడి నివాసితులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ అత్యవసర పరిస్థితిలో ఏపీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కాపవరం మాజీ సర్పంచ్ అమర్జహ బేగ్, కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఎండి ఫసి ఉల్లా బేగ్ తక్షణమే స్పందించారు. వరద నీటిలో చిక్కుకున్న సుమారు 100 కుటుంబాలను ప్రమాదకర ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి స్వయంగా ఆహారం సమకూర్చి మానవత్వం చాటుకున్నారు.
వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు వేగవంతం చేయాలని, ముంపు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కాలువల్లో పూడికతీత పనులు సక్రమంగా జరగకపోవడం వల్లే ఈ రకమైన ముంపు సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకోవాలని, తక్షణమే పంట నష్టపరిహారం అందజేయాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: ఎల్లారెడ్డి మండల పరిధిలోని అన్నా సాగర్ గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరం పై ఎల్లారెడ్డి పోలీసు సిబ్బం దితో కలిసి దాడి నిర్వహిం చడం జరిగింది.
ఈ దాడిలో పేకాట ఆడు తున్న 8 మంది వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి ?24,600 నగదు, 6 మొబైల్ ఫోన్లు మరియు 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ పేకాట జూదం వంటి చట్టవిరుద్ధ కార్యాలపాలకు పాలు పడితే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదానికి బానిసై కుటుంబాలను రోడ్డున పడనీయద్దని యూత్ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. పరిసర ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎల్లారెడ్డి ఎస్సై రాజు తెలిపారు.

కామారెడ్డి జిల్లాలో దారుణం

చెట్ల పొదల్లో పసికందును వదిలేసిన వైనం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లాలో మానవత్వం మంటగలిసే ఘటన చోటుచేసుకుంది. దొమకొండ దొమకొండ మండల గ్రామ శివారులో, అప్పుడే పుట్టిన పసికందును చెట్ల పొదల్లో వదిలేసి వెళ్లిపోయిన అమానవీయ ఘటన కలకలం రేపింది. గొర్రెల కాపర్ల అప్రమత్తతతో శిశువుకు ప్రాణాపాయం తప్పింది.
మండల గ్రామ శివారులోని చెట్ల పొదల మధ్య నుంచి పసికందు ఏడుపు వినిపించడంతో, అటుగా గొర్రెలు కాస్తున్న కాపర్లు గమనించారు. వెంటనే అక్కడికి వెళ్లి చూడగా, అప్పుడే పుట్టిన శిశువు కనిపించింది. దీంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.
సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, శిశువును రక్షించారు. తొలుత దోమకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు.
శిశువును ఎవరు వదిలివెళ్లారు, ఏ పరిస్థితుల్లో ఈ ఘటన చోటుచేసుకుంది అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. పసికందును పొదల్లో వదిలేసిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నెలవారీ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో కలెక్టర్ మాట్లాడి, విధుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోదాం భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం నిఘా కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.
ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, ఆర్ అండ్ బి శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డులో శ్రీమతి భారతి ఎస్ సి ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు రూ. 22 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలను ప్రారం భించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలకు సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. సుమారు రూ. 22 లక్షలతో పాఠశాల భవనాన్ని నిర్మించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించిన శ్రీమతి భారతి కి, ఎస్ సి ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్పర్సన్ కాసర్ల గోదావరి, కమిషనర్ పర్వతాలు, కౌన్సిలర్స్ వినోద రాజు పాటిల్, మాధవి, టిపిఓ దేవరాజు, డిఇఓ మల్లికార్జున్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మర్కల్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు అభినందనలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: మర్కల్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు కామారెడ్డి లో నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ యూత్ ఫెస్టివల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ప్రిన్సిపల్ డాక్టర్ సి శోభారాణి అభినందించారు కామారెడ్డి జిల్లా మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి కి చెందిన విద్యార్థులు, కామారెడ్డి నందు నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ యూత్ ఫెస్టివల్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, బహుమతులు గెలుపొందారు. నాటక ప్రదర్శన లో ప్రథమ బహుమతి,జానపద నృత్య ప్రదర్శన లో ప్రథమ బహుమతి, జానపద గాన పోటీలో ధ్వితీయ బహుమతి సాధించారు. గెలుపొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్.కే.వనజ, సభ్యులు నవనీత, ప్రియాంక తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

ప్రశాంత వాతావరణంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ పూర్తి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి కొవ్వూరు మండలంలో రెండో విడత సాధారణ ఎన్నికల భాగంగా నిర్వహించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మండల వ్యాప్తంగా ఉన్న 15 పంచాయతీల పరిధిలోని 20 ఎంపీటీసీ స్థానాలకు, ఒక జడ్పీటీసీ స్థానానికి గురువారం ఎలక్షన్ జరిగిది ఈ ఎన్నికల పట్ల స్థానిక ఓటర్లు ఎంతో ఆసక్తిని, ఉత్సాహాన్ని కనబరిచారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్‌లో ఓటర్లు ఉదయమే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.పోలింగ్ సరళి ఉదయం నుంచి చాలా ఉత్సాహంగా సాగింది. తొలి నాలుగు గంటల్లోనే 31.60 శాతం ఓటింగ్ నమోదు కావడం విశేషం. ముఖ్యంగా మహిళా ఓటర్లు తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవడంలో పురుషులతో సమానంగా, కనబరుస్తూ పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. మండలంలోని కుమారదేవం పోలింగ్ బూత్‌లో ఓటింగ్ సరళిని



సాధారణ ఎన్నికల పరిశీలకురాలు ఎం. గౌతమి స్వయంగా పరిశీలించారు. అక్కడ చేపట్టిన ఏర్పాట్లను, పోలింగ్ జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించిరు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ నియోజవర్గ పరిశీలకులు పి శివప్రసాద్ మండలంలో దొమ్మేరు, పెనకనమెట్ట, ధర్మవరం పోలింగ్ కేంద్రాలని ఓటింగ్ శాతాన్ని పరిశీలించారు.పోలింగ్ ముగిసే సమయానికి మండలంలో మొత్తం 73.91 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు అధికారికంగా వెల్లడించారు. మండలంలోని మొత్తం 55,640



మంది ఓటర్లకు గాను 41,125 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన వారిలో 20,416 మంది పురుషులు కాగా, 20,709 మంది మహిళలు ఉండటం గమనార్హం. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించడంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ గడువు ముగిసిన అనంతరం నిబంధనల ప్రకారం బ్యాలెట్ బాక్సులను పటిష్ట భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌లకు అధికారులు తరలించారు.

కష్టపడి ఎదిగిన వైద్యుడికి ఐయంఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు

డాక్టర్ వేములపల్లి నరేష్ కుమార్‌కు ఘన సన్మానం.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. వరంగల్ పోర్టు రోడ్డు లోని సన్ యన్ హాస్పిటల్ అధినేత ఐయంఏ (xహూ) జిల్లా జనరల్ సెక్రటరీగా డాక్టర్ వేములపల్లి నరేష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా సోలార్ ఎలక్ట్రిసిటీ ప్రతినిధి(డి.ఇ)
గంధం రాజేందర్, తోపాటు ,ఐజేయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేసు లక్ష్మణ్ లు వరంగల్ నగరంలోని పోర్టు రోడ్డు లోపల డాక్టర్ నరేష్ క్లినిక్‌కు వెళ్లి ఆయనను శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.
మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన వేములపల్లి రాములు కుమారుడైన నరేష్ కుమార్ కష్టాన్ని నమ్ముకొని, పట్టుదలతో వైద్యవృత్తిలో ఎదిగారు. వృత్తిపట్ల నిబద్ధత, రోగుల పట్ల సేవాభావంతో వైద్యుడిగా మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ,సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఇప్పుడు ఐయంఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. నూతన బాధ్యతల్లోనూ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.
డాక్టర్ నరేష్ ఎంపికపై స్వస్థలమైన ఇనుగుర్తి మండల కేంద్రంలోని పలువురితో పాటు జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్యులు గ్రామస్తులు అభినందన తెలిపారు.

ఉద్యమాల బాటలో సాగిన ప్రస్థానం.. అర్ధంతరంగా ముగిసిన జీవితం!

బొట్ట శివకుమార్ అకాల మరణంతో విషాదం..

ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు అంత్యక్రియల ఖర్చులకు వర్కాల అంజయ్య కుటుంబం రూ.5 వేల ఆర్థిక సాయం



గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 5: నల్గొండ జిల్లా గట్టుపల్ మండలం తెరటుపల్లి గ్రామ ఉపసర్పంచ్ బొట్టు శివకుమార్ అకాల మరణం తీవ్ర విషాదాన్ని నింపింది. విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహతో ప్రజా సమస్యలపై స్పందిస్తూ ఎస్ఎఫ్ఐ యువజన నాయకుడిగా తన ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించారు. విద్యార్థుల హక్కులు, యువత సమస్యలు, సామాజిక అసమానతలపై గళమెత్తుతూ ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నిస్తూ, వాటి పరిష్కారం కోసం తనవంతు కృషి చేశారు.ముఖ్యంగా అణగారిన వర్గాలు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించే తత్వం ఆయనది. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజల హక్కుల కోసం తన గొంతును వినిపించారు. ఉద్యమాల్లో సహచరులతో కలిసి పనిచేస్తూ యువతలో చైతన్యం నింపే ప్రయత్నం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా బాధితులకు అండగా నిలవడం, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఈ క్రమంలో ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు, యువతలో మంచి గుర్తింపు, గౌరవం సంపాదించుకున్నారు.ఉద్యమ ప్రస్థానం నుంచి గ్రామస్థాయి ప్రజాప్రతినిధిగా ఎదిగిన శివకుమార్ ఉపసర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలోనూ తనదైన ముద్ర వేశారు. పదవితో సంబంధం లేకుండా ప్రజలతో మమేకమై ఉండటం, అందరితో కలిసిమెలిసి సాగడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న నాయకుడిగా, అణగారిన వర్గాల తరఫున ప్రశ్నించే గొంతుకగా ఆయన సంపాదించుకున్న గుర్తింపు చిరస్మరణీయం. నిత్యం ప్రజల మధ్య ఉంటూ సామాజిక సమస్యలపై స్పందించిన యువ నాయకుడు అకాలంగా కన్నుమూయడం సహచర ఉద్యమకారులు, అభిమానులు, గ్రామ ప్రజలను కలచివేసింది. ఆయన మరణం కుటుంబానికే కాకుండా ప్రజా ఉద్యమాలకు కూడా తీరని లోటుగా మిగిలింది.శివకుమార్ అంత్యక్రియల్లో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామస్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసు కుంటూ నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు వర్కాల అంజయ్య తన కుటుంబం తరఫున మృతుడి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.

5వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ -- 2026.

ముఖ్య అతిథిగా పాల్గొన్న - తెలంగాణ రాష్ట్ర కోకో అసోసియేషన్ అధ్యక్షులు,

తెలంగాణ రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి,



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ గేమ్స్ ఉ స్పోర్ట్స్ మీట్ -- 2026 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ,వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తోట శ్యామ్ ప్రసాద్ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న పోలీస్ క్రీడాకారులను, క్రీడా అధికారులను అభినందించి,వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.క్రీడలు కేవలం పోటీలకే పరిమితం కాకుండా క్రమశిక్షణ ఐకమత్యం, పట్టుదల ఆత్మవిశ్వాసానికి ప్రతీకలని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బందిలో క్రీడా స్ఫూర్తిని మరింత పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.


అకాల మరణం చెందిన మూశం సారంగపాణి కుటుంబానికి రూ.57 వేల ఆర్థిక సాయం.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. వరంగల్‌లోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన మూశం సారంగపాణి ఇటీవల అకాల మరణం చెందడంతో, ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు చిన్ననాటి మిత్రులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా కాశిబుగ్గకు చెందిన సారంగపాణి చిన్ననాటి మిత్రులు అందరూ కలిసి రూ.57,000 ఆర్థిక సహాయాన్ని సేకరించి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా చైర్మన్ బేతి అశోక్ బాబు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

ఆపద సమయంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులను ఈ సందర్భంగా అభినందించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు మనకు చేతనైన సహాయం అందించడం మానవత్వానికి నిదర్శనమని అశోక్ బాబు పేర్కొన్నారు.స్నేహం అంటే కష్టకాలంలో తోడుగా నిలవడం అనే విషయాన్ని ఈ మిత్రులు మరోసారి నిరూపించారు. ఈ కార్యక్రమంలో లయన్ పోషల సురేందర్, దండు దయాసాగర్, రామ రమేష్, మహేందర్ ,యుగేందర్, వెంకన్న, కృష్ణ, జగన్, గోరంటల మనోహర్, మంతెన అమ్రేష్, పెద్ద ఎత్తున చిన్ననాటి మిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నరకాసుర వధ ఉత్సవ కరపత్రాల ఆవిష్కరణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. రంగశాయిపేటలో నిర్వహించనున్న శ్రీ నరకాసుర వధ ఉత్సవాల సందర్భంగా ఉత్సవానికి సంబంధించిన కరపత్రాలను గురువారం ఉదయం 10:00 గంటలకు మహంకాళి దేవాలయ ప్రాంగణంలో కరపత్రాల ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి నరకాసుర వధ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు శెంకేషి వెంకటేశ్వర్లు , మాట్లాడుతూ చెడుపై మంచి విజయానికి సంకేతం ఈ నరకాసుర వద రేపు జరగబోయే నరక చతుర్దశి సందర్భంగా కార్యక్రమాన్ని రేపు సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తామని రంగసాయిపేట లో ఉన్న మేధావులు పెద్దలు మహిళలు అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలు కుల సంఘాలు హాజరయ్యి ఈ యొక్క నరకాసుర వలన విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా నరకాసుర వధ ఉత్సవం యొక్క విశిష్టతను, పండుగ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పూసల కిరణ్ , ప్రధాన కార్యదర్శి మండల హరీష్ కుమార్, కోశాధికారి కెంచ నరేష్, ఉపాధ్యక్షులు బక్కి వంశీ, కన్నబోయిన కుమార్ యాదవ్ ముఖ్య సలహాదారులు శంకేసి రాజేష్, దామెరకొండ సదానందం, కత్తి ఎల్లా గౌడ్ , శంకేషి సుధాకర్, శంకేషి గణేష్, కార్యనిర్వహర్ కార్యదర్శులు బజ్జురు విష్ణు, బుచ్చిబాబు రావుల చిన్ని పాలకుర్తి సుమన్ కార్యదర్శులు రావుల రాజు మాడిశెట్టి సతీష్, చిగిరి పూర్ణచందర్ మండల శివరాం, రాగి శ్రీకాంత్, బొల్లికొండ వినయ్ మరియు , స్థానిక పెద్దలు, యువకులు భక్తులు హాజరయ్యారు

వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి నీ ఘనంగా సన్మానించిన

జిల్లా అధ్యక్షుడు అయూబ్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన అబ్బిడి రాజిరెడ్డి నేడు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ పార్టీ మండల, డివిజన్ అధ్యక్షుల సమక్షంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ గారు మాట్లాడుతూ రాజిరెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమని, రైతుల సంక్షేమం, సహకార రంగ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షిం చారు. ఆయనకు ఈ పదవి మరిన్ని ప్రజాసేవా అవకాశాలను కల్పించాలని కోరుకుంటూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల అధ్యక్షులు పొశాల వెంకన్న, ఇస్లావత్ సావిత్రి, దాడి శివ, ఇండ్ల రవికుమార్, డివిజన్ అధ్యక్షులు జన్ను అరుణాకర్, సయ్యద్ ఇంతియాజ్, మాడుగుల రాజ్ కుమార్, అశోక్, మహమ్మద్ జానీ, పసునూరి శ్రవణ్, కాంగ్రెస్ నాయకులు మన్నె బాబురావు, ఎల్గొండ ప్రవీణ్, గోదాసి చిన్న, కిన్నెర రవి, మంద సన్నీ, షేక్ దస్తగిరి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన 5వ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ , గేమ్స్ మీట్ -- 2026.







వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 2026 నవంబర్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన 5వ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ , గేమ్స్ మీట్ -- 2026 ఘనంగా ముగిసింది.హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియం, స్కిల్ స్టోర్క్ స్కూల్, కిట్స్ కళాశాల క్రీడా ప్రాంగణం మరియు పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని రాణి రుద్రమదేవి హాలులో పురుష, మహిళా పోలీస్ క్రీడాకారులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు.
ఈ పోలీస్ మీట్‌లో భాగంగా వాలీబాల్, బాస్కెట్‌బాల్, ఖో-ఖో, కబడ్డీ, హాకీ, ఫుట్‌బాల్, సెపక్ తక్రా తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ యూనిట్లకు చెందిన 1,535 మంది పోలీస్ క్రీడాకారులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్టీ జోన్-1 ఐజీ శ్రీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, పోలీస్ సిబ్బందికి విధి నిర్వహణలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, ఇలాంటి క్రీడా పోటీలు సిబ్బందిలో క్రీడాస్ఫూర్తి, ఐకమత్యం, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులకు వార్షిక ఇంక్రిమెంట్లు కూడా లభిస్తాయని పేర్కొన్నారు.
అనంతరం వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, జట్లకు బహుమతులు, ట్రోఫీలను అందజేసి అభినందించారు. మూడు రోజుల పాటు క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ని ఇతర అధికారులను అభినందించారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీమతి ఎన్. శ్వేత, ఐపీఎస్ మాట్లాడుతూ, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన పోలీస్ క్రీడాకారులు చక్కటి క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొని తమ క్రీడాస్ఫూర్తిని చాటారని తెలిపారు. ఇంతటి ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజాసేవలోనూ అదే ఉత్సాహంతో ముందుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా, మూడు రోజుల పాటు క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రాయల ప్రభాకర్ రావు, ఇతర అడిషనల్ డీసీపీలు, సీఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రామాయణ: పార్ట్-1 రివ్యూ



రామాయణం పార్ట్ 1
నటీనటులు: రణ్‌బీర్ కపూర్, యశ్, సాయి పల్లవి, సన్నీ డియోల్, కాజల్, శోభన, అరుణ్, రవి దూబే, లారా దత్తా తదితరులు
నిర్మాణ సంస్థ: ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, ణచీజు+, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్
నిర్మాత: నితేష్ తివారీ
దర్శకుడు: నితేష్ తివారీ
సంగీతం: జిమ్మర్, ఏ.ఆర్. రెహమాన్
విడుదల తేది: నవంబర్ 5, 2026

ధర్మం అంటే ఏంటి? మాట విలువ ఏంటి? ఆశ మనిషిని ఎలా కృంగదీస్తుంది? స్వామి భక్తి అంటే ఏంటి? ఇలా.. ఎన్నో ప్రశ్నలకు సమాధానం ఆది కావ్యం రామాయణం. ఈ కావ్యానికి ఇప్పటికే ఎంతో మంది దృశ్యరూపం ఇచ్చారు. తెలుగుతో పాటు అన్ని భాషల్లోనూ ఎన్నో సినిమాలు తెరకెక్కాయి. ఇప్పుడు, సరికొత్త హంగులతో భారీ బడ్జెట్‌తో వచ్చిన చిత్రం రామాయణ(తెలుగులో రామాయణం). రణ్‌బీర్, యశ్, సాయి పల్లవి లాంటి పాన్ ఇండియా స్టార్స్ నటించడంతో మొదటి నుంచే ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. మరి ఆ అంచనాలను ఈ 'రామాయణం' అందుకుందా లేదా? రివ్యూలో చూద్దాం.

కథేంటంటే..
రామాయణం..అందరికీ తెలిసిన కథే. ప్రత్యేకంగా చెప్పుకోనక్కర్లేదు. దర్శకుడు నితేష్ తివారీ రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాడు. మొదటి భాగంలో రావణుడు ఘోర తపస్సు చేసి, బ్రహ్మ నుంచి వరం పొందడం దగ్గర్నుంచి కథను ప్రారంభించాడు. అతను లంకను స్వాధీనం చేసుకోని ముల్లోకాలకు అధిపతి గా మారడం.. ఆ తర్వాత రాముడి జననం.. యోధుడిగా మారడం..సీతా పరిణయం.. వనవాసం.. శూర్పణక పరాభవం, మాయా లేడిని పంపి, సీతని రావణుడు ఎత్తుకు రావడం వరకు పార్ట్ 1లో చూపించాడు. ఇక రావణుడితో రాముడి యుద్ధం పార్ట్ 2లో ఉండబోతుంది.

ఎలా ఉందంటే..
ఇది అందరికీ తెలిసిన కథే. దాన్ని తెరపై ఎలా చూపించారనేది ముఖ్యం. విజువల్స్ పరంగా మ్యాజిక్ చేయాలి. నేటి తరాన్ని సైతం ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలి. ఈ విషయం దర్శకుడి నితీష్ తివారీకి బాగా తెలుసు. అందుకే తెలిసిన, జన బాహుళ్యంలో ప్రచారం ఉన్న రామాయణ కథనే ఎంచుకొని..దానికి విజువల్ ట్రీట్ ఇచ్చాడు. అదే సమయంలో ఎమోషన్స్ కూడా మిస్ కానివ్వలేదు. కానీ ప్రతి విషయం డీటెయిల్డ్ చూపించడంతో నిడివి పెరిగి(దాదాపు మూడు గంటలు) ల్యాగ్ ఫీలింగ్ రావొచ్చు. కొన్ని చోట్ల సీరియల్స్ లా సాగదీసినట్లుగా అనిపిస్తుంది. విజులవ్స్ పరంగా మాత్రం ఈ సినిమా నెక్ట్స్ లెవల్ అని చెప్పొచ్చు. రావణుడితో జటాయువు పోరాటం చేసే సీన్ ఈ సినిమాకే హైలెట్.

సినిమా న్యూస్

ఓటీటీలోకి జైలర్2..

స్ట్రీమింగ్ డేట్ ఇదే.. అధికారిక ప్రకటన

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా వచ్చిన లేటెస్ట్ యాక్షన్ మూవీ జైలర్-2. గతంలో రిలీజైన జైలర్‌కు సీక్వెల్‌గా ఈ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. నెల్సన్ దిలీప్ కుమార్ ఈ మూవీకి దర్శకత్వం వహించారు. దసరా కానుకగా గత నెల 15న థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ ని షేక్ చేసింది. ఇప్పటికే రూ.800 కోట్ల వసూళ్లకు చేరువలో ఉంది.

నవంబర్ 12 నుం

అయితే ఈ మూవీ మరోసారి ఓటీటీ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. నవంబర్ 12 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్ట్రీమింగ్ కానుంది. ఈమేరకు ప్రైమ్ వీడియో ఈ స్ట్రీమింగ్ తేదీని అధికారికంగా ప్రకటించింది.కాగా ఈ చిత్రంలో రజినీకాంత్ ప్రధాన పాత్రలో నటించగా.. రమ్యకృష్ణ, యోగిబాబు కీలక పాత్రల్లో కనిపించారు. మిథున్ చక్రవర్తి, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్ తదితరులు ఈ చిత్రంలో భాగమయ్యారు. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మించింది. అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందించారు.



రాధికా ఆప్టే వ్యాఖ్యలకు పాయల్ రాజ్‌పుత్ స్ట్రాంగ్ కౌంటర్.. 'టాలీవుడ్ వల్లే ఈ


తెలుగు చిత్ర పరిశ్రమపై నటి రాధికా ఆప్టే చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆమె వ్యాఖ్యలపై పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో నటి పాయల్ రాజ్‌పుత్ స్పందించారు. టాలీవుడ్‌కు మద్దతుగా నిలుస్తూ రాధికా ఆప్టే వ్యాఖ్యలకు గట్టిగా బదులిచ్చారు. తనకు గుర్తింపు, అవకాశాలు ఇచ్చిన తెలుగు చిత్ర పరిశ్రమ గురించి ఇన్నేళ్ల తర్వాత విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని అభిప్రాయపడ్డారు. ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడిన పాయల్ రాజ్‌పుత్.. తనకు టాలీవుడ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. గత ఎనిమిదేళ్లుగా తెలుగు చిత్ర పరిశ్రమలో పనిచేస్తున్నానని, ఇక్కడ ప్రతి ఒక్కరికీ ఇచ్చే గౌరవం, కొత్తవారిని ఆహ్వానించే విధానం తనకు ప్రత్యక్షంగా తెలుసని చెప్పారు.




'చంద్రయాన్' నుంచి 'చీఫ్ సైంటిస్ట్' శివ కుమార్ దీకొండ పాత్ర పరిచయం!

ప్రముఖ దర్శకుడు వేణు ఊడుగుల సమర్పణలో, 'సింబ స్క్రీన్ స్టోరీస్' పతాకంపై ప్రవీణ్ మొలక నిర్మిస్తోన్న వైవిధ్యమైన చిత్రం 'చంద్రయాన్' గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ హిలేరియస్ అడ్వెంచర్ కామెడీ సినిమా నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్లను వేగవంతం చేసింది. ఈ చిత్రం విడుదలకు ఇంకా 8 రోజులే ఉండడంతో పాత్రలను పరిచయం చేస్తుంది చిత్రయూనిట్. ఇందులో భాగంగా హీరోగా నటిస్తున్న శివ కుమార్ దీకొండ పాత్రను చిత్ర యూనిట్ అత్యంత ఆసక్తికరంగా పరిచయం చేసింది. ఈ మిషన్ వెనుక ఉండే అసలు మాస్టర్ మైండ్ మరియు 'చీఫ్ సైంటిస్ట్' అంటూ శివకుమార్ దీకొండ లుక్‌తో కూడిన కొత్త ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు.

సమాజంలో తమని తక్కువ చేసి మాట్లాడిన వారి ముందు తమ ప్రతిభను నిరూపించుకోవాలని నలుగురు గ్రామీణ యువకులు గట్టిగా నిర్ణయించుకుంటారు. ఎవరికీ అంతుచిక్కని ఆలోచనగా సొంతంగా ఒక రాకెట్ తయారు చేసి, ఏకంగా చంద్రమండలానికి వెళ్లాలని వారు సాహసించడమే ఈ చిత్ర ప్రధానాంశం. ఈ క్రమంలో మందమర్రి నుంచి చందమామ వరకు సాగే ఈ ప్రయాణం ఆద్యంతం నవ్వులు పూయించనుంది. శివ కుమార్ దీకొండ, స్వప్న ప్రియదర్శిని, రవి శివతేజ, వంశీధర్, లోకేష్, 'బలగం' సత్యనారాయణ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు



సుధీర్ 'గోట్' ట్రైలర్ చూశారా?



సుడిగాలి సుధీర్, దివ్యభారతి ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కుతున్న చిత్రం ' ఎమ్ చంద్రశేఖర్ నిర్మాణంలో రూపొందుతోంది. ఈ సినిమా నవంబర్ 12న విడుదల కానుంది. ఈ క్రమంలో ఈ రోజు (గురువారం) ట్రైలర్ విడుదలైంది. దీనిని హీరో దుల్కర్ సల్మాన్ విడుదల చేశారు. క్రికెట్ నేపథ్యంలో తీర్చిదిద్దినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది.

నిర్మాత మాట్లాడుతూ 'సుడిగాలి సుధీర్ కెరీర్‌లో అత్యంత భారీ బడ్జెతో నిర్మించిన చిత్రమిది. ఆయన క్రేజ్‌కు తగ్గ కథను ఎన్నుకుని ఈ సినిమా నిర్మించాం. ఆయన పాత్ర నేటి యువత కనెక్ట్ అవుతుంది. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతను ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంటుంది' అని అన్నారు.

కాగా చిత్రంలో మొట్ట రాజేంద్రన్, సర్వదమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, పృథ్వీ, అదుకలం నరైన్, ఆనంద రామరాజు, పమ్మిసాయి, చమ్మక్‌చంద్ర, నవీన్ నేని తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

Printed by HAMARA WARANGAL PRINTERS AND GRAPHICS Published by GUNDLA SRINIVAS on behalf of GUNDLA SRINIVAS, printed at WARANGAL and published at H-NO: 2-55, PEDDAPUR VENKATAPUR MANDAL, PEDDAPUR, WARANGAL, TELANGANA - 506168. editor CHENNA RAMA KRISHNA.9573317147,8096914960